# స్వాతంత్రోద్యమ అమరవీరులకు ఘన నివాళులు

**రాజంపేట (కామారెడ్డి) జనవరి 30 (ప్రజా జ్యోతి)**కామారెడ్డి: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తులను స్మరించుకుంటూ కామారెడ్డి జిల్లా యంత్రాంగం ఘన నివాళులర్పించింది. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సారథ్యంలో సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూర్ అహ్మద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజల కోసం

కామారెడ్డి

శుక్రవారం 31 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04


# పేరిణి సాంప్రదాయకమైన నృత్యం



***గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఢిల్లీలో ప్రదర్శన***

***ఈనెల 26 నుండి 31 వరకు నృత్య ప్రదర్శన పోటీలలో..!***

***ప్రాచీన నృత్య కళల లో ప్రావీణ్యం..!***

***ఎన్నో అవార్డులు పొందిన నృత్య కళాకారిని***

***పేరిణి' నృత్యం పట్ల యువతకు ఆసక్తి***

***పేరిణి పిల్లలకి పరిచయం చేస్తా..!***

***కళాకారిని "బొల్లిపల్లి దీపిక"***

*రామారెడ్డి జనవరి 31 (ప్రజా జ్యోతి)*

నృత్యం... అంకిత భావం

తెలంగాణ నృత్య కళలో అంతర్జాతీయంగా పేరు తెచ్చింది 'పేరిణి' సంప్రదాయబద్ధకమైన ఈ నృత్యాన్ని పిల్లలకు నేర్పించడానికి ఇప్పుడిప్పుడే తల్లిదండ్రులు ముందుకొస్తున్నారు. శిక్షకులు తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ.. పేరిణి నృత్యం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా లోని ప్రాంతంలో పెద్దగా పరిచయం లేదు. నేర్చుకున్నవారి సంఖ్య కూడా తక్కువే. 2024 లో పెళ్లి తర్వాత కామారెడ్డి జిల్లాకు వచ్చిన దీపిక ఈ నృత్య రీతులను 5 నుంచి 18



# పేదలకు న్యాయం చేయడమే నా లక్ష్యం

## - హైకోర్టు న్యాయవాదిగా ప్రమాణం స్వీకారం చేసిన తిరుపతిరెడ్డి

**తాడ్వాయి జనవరి 30 ప్రజా జ్యోతి**

తాడ్వాయి మండలం ఎంద్రియల్ గ్రామానికి చెందిన రెడ్డి గారి , తిరుపతి రెడ్డి ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి తన స్వయంకృషి పనులు చేసుకుంటూ ఉన్నత విద్యలు చదువుకుంటూ నిత్యం ఏదో ఒక్క ప్రజలకు సేవ చేయాలని తపనతో , ఒకవైపు చదువు, మరొకవైపు పేదలకు ఏదో ఒక రూపంలో




## ఎన్నికల కోడ్ ఉల్లంఘన: అధికారుల ఆధ్వర్యంలో

# ప్లెక్సీలు, జెండాలు తొలగింపు

**రాజంపేట (బిబిపేట) జనవరి 30 (ప్రజా జ్యోతి)**

బిబిపేట మండల కేంద్రంలోని ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రచార సామగ్రిని తొలగించాలనే ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఏ పార్టీలు స్పందించకపోవడంతో అధికారులు స్వయంగా చర్యలు తీసుకున్నారు. బిబిపేట మండలంలో ఎమ్మార్వో గిద్ద, పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి పార్టీల ప్లెక్సీలు




# ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం

### మండల వైద్యాధికారి రామచందర్



**రామారెడి జనవరి 30 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండలంలోని రెడ్డిపేట్ గ్రామంలో పశువులకు సంబంధించిన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి డా. రాంచందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. రాంచందర్ మాట్లాడుతూ గ్రామంలోని పాడి రైతులందరూ తమ తమ పాడి పశువులు 15 నెలలకు ఒక ఈత ఈనేల ప్రణాళికతో ఉండాలని సూచించారు. పశువు సకాలంలో ఎదకు రావాలంటే వాటికి నట్ట ల మందులు మరియు మినరల్ మిక్సర్ లాంటివి తప్పకుండా వాడాలని సూచించారు. గ్రామంలోని పశువైద్య శిబిరానికి విశేష ఆదరణ లభించింది. ఈనాటి శిబిరంలో 15 సాధారణ చికిత్సలు, 55 గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 4 కృత్రిమ గర్భధారణలు, 15 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది అని మండల పశువైద్యాధికారి డాక్టర్ రాంచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వి.ఎల్.ఓ శ్రీనివాసరావు, కొండల్ రెడ్డి జీవో%శీ%, నారాయణ జె వివో, రమేష్ వి ఏ, సిబ్బంది ఆంజనేయులు, బాలమని గ్రామంలోని పాడి రైతులు రవీందర్, రమేష్, సుధాకర్, ముగ్గం రాజం, ముదాం రాజు,ఎంబరి శివయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన రోహిత్ కుమార్ కు సన్మానం



**తాడ్వాయి జనవరి 30 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా కేంద్రంలో డాక్టర్ హరికిషన్ రావు శాంత బాయ్ కుమారుడు రోహిత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భర్తీ కొరకు నిర్వహించిన టిఎస్.పి.ఎస్.సి గ్రూప్ ఫోర్త్ లో ఉత్తీర్ణుడై వైద్య విధాన పరిషత్ కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ అసిస్టెంట్ గా నియామకం అయినందున వారిని వారి ఆత్మీయ సంబంధికులు ఈరోజు పూలమాలతో, శాలువాలతో ఘనంగా వారి స్వగృహంలో సన్మానించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు మారంపల్లి గంగాధర్ రాష్ట్ర ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షులు, బలవంతరావు పటేల్ జనగామ, తాడ్వాయి మండలం మాజీ బిజెపి అధ్యక్షులు శ్రీ వెంకట్రావు, రావులూర్ గ్రామానికి చెందిన రాజేశ్వరరావు పటేల్, తిప్పారం గ్రామానికి చెందిన బాబురావు, గంగాధర్ రావు, ఎర్రియాల గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వాతంత్రోద్యమ అమరవీరులకు ఘన నివాళులు




**రాజంపేట (కామారెడ్డి) జనవరి 30 (ప్రజా జ్యోతి)**కామారెడ్డి: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తులను స్మరించుకుంటూ కామారెడ్డి జిల్లా యంత్రాంగం ఘన నివాళులర్పించింది. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సారథ్యంలో సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూర్ అహ్మద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# చెరుకు రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి






### - ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**నాగిరెడ్డి పేట్(సదాశివానగర్)జనవరి30(ప్రజాజ్యోతి):** చెరుకు రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. గురువారం సదాశివనగర్ మండలం మర్కల్ వద్ద అశోక్ గార్డెన్స్?లో చెరుకు అభివృద్ధి కమిటీ (సీడీసీ) ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధి గా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ హాజరయ్యారు. చైర్మనగా ఇర్షాద్ఉద్దిన్, డైరెక్టర్లుగా పీర్ రెడ్డి, నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా ఫ్యాక్టరీ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఉంటుంది కానీ ఎప్పుడు కూడా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సంబంధించిన ఏ ఒక్క నాయకుడు కూడా దీనికి చైర్మన్ కాలేదని తెలిపారు. ఎమ్మెల్యే దీని కోసం 9 నెలలుగా సీఎం, మంత్రి తో వ్యక్తిగతంగా మాట్లాడి ఎంతో మందితో కొట్లాడితే ఈ పదవి వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వాలు నియోజకవర్గాన్ని 10 యేండ్లు వెనకకి నెట్టేసాయని తెలిపారు. ఇప్పుడిప్పుడే దారిన పెడ్తున్నామని అన్నారు. చెరుకు రైతులకు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా అన్నీ విధాలుగా రైతులకు సహాకరించాలని చైర్మన్, గాయత్రి షుగర్స్ యాజమాన్యానికి తెలిపారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం

# అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

*మండల బిఆర్ఎస్ నాయకులు*

*కాంగ్రెస్ ప్రవేశపెట్టిన దొంగ హామీలు తక్షణమే నెరవేర్చాలి..?*

*అర్హులైన లబ్ధిదారులకు అండగా బిఆర్ఎస్ పార్టీ..!*

*ఏ ఒక్క పథకం కూడా పూర్తి కాలేదు..?*

*ఇప్పటికైనా ప్రజల సంక్షేమ పథకాలు అందేలా చూడాలి.*


*420 సంక్షేమ పథకాలను అమలు చేయాలి.*

*ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టో హామీలను నెరవేర్చాలి*



**రామారెడ్డి జనవరి 30 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కల్వకుంట్ల కేటీఆర్ , స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాలతో రామారెడి మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ విగ్రహానికి తమ పార్టీ తరపున వినతి పత్రాన్ని అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనలో తెలంగాణ ప్రజలకు మభ్యపెట్టి ఎన్నికలలో ఇచ్చిన దొంగ హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు గడిచిన ఇప్పటివరకు కూడా ఏ ఒక్క పథకం కూడా పూర్తి కాలేదని ఇప్పటివరకు విడుదల చేసిన ఆరు సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు నమ్మశక్యంగా లేవని దగా కోరు 420 హామీల అమలు పై మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దింపడానికి స్థానిక సమరానికి సిద్ధం అయ్యేవిధంగా కార్యచరణ రూపొందించామని, అంతేగాక తెలంగాణ ప్రజలను మోసపూరితంగా మభ్యపెట్టే విషయాలు మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇకనైనా నిద్ర నుండి మేల్కొనాలని, ఇచ్చిన హామీలను, ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అమలుపరిచే విధంగా పకడ్బందీగా ప్రజలకు పథకాలు అందించాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల తరఫున కాంగ్రెస్ మేడలు వంచి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పరిచే దిశగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని, ఈ దగా కోరు ప్రభుత్వం మాకు వద్దు బాబు అంటున్న ప్రజలు అయినా తీరు మార్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బానిస సంఖ్యలను తెంపడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని, రాబోయే రోజులలో తెలంగాణ ప్రజలకు ధైర్యంగా అండగా నిలిచే ప్రభుత్వంగా కెసిఆర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అంత వరకు బిఆర్ఎస్ నాయకులు నిద్రపోకుండా అహర్నిశలు ప్రజల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నాయకులను అడుగడుగునా నిలదీయడం జరుగుతుందని, పేర్కొన్నారు. గతంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, ఇలాంటి అనేక రకాల సంక్షేమ పథకాలు పేరుకే తప్ప చేసింది ఏమీ లేదని రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఎంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారు తెలవదా..? అదేవిధంగా భేషరతుగా మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. ఏది కూడా సరిగ్గా అమలు కాలేదని, ఇది గాక మరో మూడు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇప్పటికే ఆ సంక్షేమ పథకాలను అమలు చేశామని సంకలు గుద్దుకుంటున్న ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయడంలో దగా కోరు ప్రభుత్వంగా మారిందని ధ్వజమెత్తారు. అయిన. అంతేగాక ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చూసే బాధ్యత బి ఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు వెన్నంటూ పోటీ సమరానికి సంసిద్ధంగా ప్రతి సవాలను ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉన్నామని కారకండిగా ప్రభుత్వాన్ని గర్జించి భారీ ఎత్తున బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ 420 హామీల నిరసన పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, ఆర్యవైశ్య రాజకీయ విభాగ అధ్యక్షులు పడిగల శ్రీనివాస్, రామారెడ్డి గ్రామ తాజా ఉపసర్పంచ్ పోతునురి ప్రసాద్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నర్సారెడ్డి, ఆ పార్టీ సెక్రెటరీ లాగల మైపాల్, బండి శ్రీనివాస్, గొల్లపల్లి సీనియర్ నేత పాల మల్లేష్, గొల్లపల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్, నరేష్, కడెం శ్రీకాంత్, లింగాపురం శంకర్, గొర్రె శంకర్, జంగం లింగం, బాల్ దేవ్ చిన్న అంజయ్య, దండ బోయిన సిద్ధ రాములు, కాసర్ల స్వామి, కట్లకుంట సుధాకర్, రాజనర్సా గౌడ్, మల్లేష్ యాదవ్, భారీ ఎత్తున బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పేరిణి సాంప్రదాయకమైన నృత్యం








**రామారెడ్డి జనవరి 31 (ప్రజా జ్యోతి)**

నృత్యం... అంకిత భావం

తెలంగాణ నృత్య కళలో అంతర్జాతీయంగా పేరు తెచ్చింది ' పేరిణి ' సంప్రదాయబద్ధకమైన ఈ నృ త్యాన్ని పిల్లలకు నేర్పించడానికి ఇప్పుడిప్పుడే తల్లిదండ్రులు ముందుకొస్తున్నారు. శిక్షకులు తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ.. పేరిణి నృత్యం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా లోని ప్రాంతంలో పెద్దగా పరిచయం లేదు. నేర్చుకున్న వారి సంఖ్య కూడా తక్కువే. 2024 లో పెళ్లి తర్వాత కామారెడ్డి జిల్లాకు వచ్చిన దీపిక ఈ నృత్య రీతులను 5 నుంచి 18 సంవత్సరాల పిల్లలకు పేరిణి లాస్యం,తాండవం లో ఆమె శిక్షణ ఇస్తుంది. పేరిణి నృత్య కళను సంరక్షించే దీపం గా ఆమె పిల్లలను తీర్చిదిద్దుతుంది.

**ఉమ్మడి సంగారెడ్డి -లి నిజామాబాద్ లో**

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి సంగారెడ్డి జిల్లాల్లో ఆమె శిక్షణ మొదలుపేటగా ఇప్పటివరకు 100 కి పైగా చిన్నారులకు పేరిణి నృత్యం లో శిక్షణ నేర్పించింది. ప్రోత్సహించే వారుంటే నృత్యంలోనూ రాణిస్తామని చిన్నారులు నిరూపిస్తున్నారు. శిక్షణ పొందిన వారు రవీంద్ర భారతి, పుణ్యక్షేత్రాలు తదితర ప్రముఖ వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి ప్రముఖుల ప్రశంసలు పొందారు.

**కేంద్రం, రాష్ట్రంలో పేరిణి దీపిక గా గుర్తింపు**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కు చెందిన దీపిక 07 ఏళ్ల వయసులోనే పేరిణి నృత్యం పై ఆసక్తి పెరిగిందని తెలిపింది. నా గురువులు సంగమేశ్వర్,దుంపేటి ప్రకాష్ సునీల వద్ద ఈ నృత్యం నేర్చుకున్నానని ఆమె వివరించారు. తెలంగాణలోని రాజ్ భవన్, సెక్రటేరియట్, రవీంద్ర భారతి, నెక్లెస్ రోడ్, వేములవాడ ఆలయం, రంగారెడ్డి, మహబూబ్ నగర్, వికారాబాద్ లో ప్రదర్శనలు చేసినట్లు ఆమె వివరించగా... కేంద్రంలోని రెడ్ ఫోర్ట్, ఢిల్లీ, మినిస్ట్రీ ఆఫ్ టూరిజం నిర్వహించిన భరత్ పార్వ్ 2023, భరత్ పార్వ్ 2025 లో తెలంగాణ పేరిణి టీంలో చోటు చోటు దక్కించుకొని నృత్య ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంది.

**పిల్లలకి పేరిణి పరిచయం చేపిస్తా : దీపిక**

నాకు 07 వయసు ఉన్నప్పటి నుంచి పేరని నృత్యం నేర్చుకున్నాను. కేంద్రం, రాష్ట్రంలో అనేక ప్రోగ్రాంలో పాల్గొని ప్రముఖులతో ప్రశంసలు పొందాను. పేరిణి నృత్యం ఇప్పుడిప్పుడే బయటకి వస్తుంది.. ఈ నృత్యం ని పిల్లలకి పరిచయం చేయడమే నా లక్ష్యం. పేరిణి నృత్యం లో నన్ను ప్రోత్సహించి ఈ స్థాయిలో నిలబెట్టిన న భర్త సుధీర్ గౌడ్, నా తల్లిదండ్రులు, మా అత్తమామలకు,నా గురువులకు నా ధన్యవాదాలు.

**మన సంస్కృతి :**

కాకతీయ సామ్రాజ్యంలో పరిఢవిల్లిన సాంస్కృతిక నృత్యరూపం 'పేరిణి శివతాండవం'. 11వ శతాబ్దం నుండి 13వ శతాబ్దం వం- కు వైభవోపేతంగా విరాజిల్లింది. కానీ, కాకతీయ సామ్రాజ్య పతనానంతరం దాదాపుగా కనుమరుగై పోయింది. యుద్ధానికి సిద్ధపడే సేనలకు ఉత్ప్రేరకంగా, ప్రేరణ కలిగించే రీతిలో ఈ పేరిణి శివతాండవాన్ని తీర్చిదిద్దారు. ఈ నృత్యాన్ని రూపొందించడంలో నాటి వీరశైవ సంప్రదాయ పద్ధతులను పాటించారు. ప్రధానంగా ఇందులో ప్రదర్శించే భంగిమలు, ముద్రలు.. అన్నీకూడా యుద్ధ సన్నాహక సూచకంగా కనిపిస్తాయి. సైనికులకు పోరాటానికి సన్నద్ధం చేసేలా ఉంటాయి. పేరిణికి 'యోధుల నృత్యం' అనే పేరుకూడా ఉంది. పూర్వకాలం యుద్ధరంగానికి వెళ్లేముందు యోధులు పరమ శివుడి ఎదుట ఈ నాట్యాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రదర్శించేవారు. లయబద్ధంగా సాగే డప్పుల మోతే.. ఈ నృత్యానికి నేపథ్య సంగీతం. కాకతీయ సేనాని, గణపతి దేవుడి బావమరిది, గజసాహిణి అయిన జాయప సేనాని రచించిన 'నృత్య రత్నావళి'లో ఈ నాట్యానికి సంబంధించిన సమస్త అంశాలనూ సవివరంగా గ్రంథస్తం చేశారు.

**ఆరాధనా నృత్యం :**

కాకతీయులు నిర్మించిన శివాలయాల్లో ఆరాధనా నృత్యాలు చేసేవారు. నాటి పాశుపతులు, సంగీత నృత్యాలతో త్రికాలాల్లోనూ మూల విరాట్టుకు ఎదురుగా ఉన్న వేదికలపై 'నాట్య నివేదన' చేసేవారు. అలాంటి వేదికలను వరంగల్ కోటతోపాటు, హనుమకొండవెయ్యి స్తంభాల గుడి ముఖ మండపం, రామప్ప దేవాలయంతోపాటు ఇతర కాకతీయ ఆలయాల్లో నేటికీ చూడవచ్చు.

**'రామప్ప'లో పేరిణి శిల్పాలు**

'నృత్య రత్నావళి'లోని భంగిమలు రామప్ప ఆలయంపై శిల్పాలుగా దర్శనమిస్తాయి. వాటిలో పేరిణి నృత్యాన్ని ప్రతిబింబించే శిల్పాలూ అనేకం. ఆలయ గర్భగుడి ప్రవేశ ద్వారానికి రెండు వైపులా ఉన్న 64 శిల్పాలు.. పేరిణి నృత్య కళాకారులవే. మృదంగాన్ని వాయిస్తున్నట్లు కనిపించే శిల్పాలు కూడా ఉన్నాయక్కడ.

**పట్టం కట్టిన తెలంగాణ ప్రభుత్వం**

పేరిణి నృత్యానికి తెలంగాణ ప్రభుత్వం పట్టం కట్టింది. 'భాషా %-% సాంస్కృతిక శాఖ' ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలల్లో పేరిణి శివతాండవాన్ని విద్యా ప్రణాళికలో చేర్చింది. రవీంద్ర భారతిలో 30 రోజుల శిక్షణా శిబిరాన్నీ ఏర్పాటు చేసింది. పేరిణి' నృత్యం పట్ల యువతకు ఆసక్తిని, అనురక్తిని ప్రభుత్వం కలిగించింది.

## 3న అయ్యప్పస్వామి మందిర నిర్మాణానికి భూమి పూజ

### - ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

**నాగిరెడ్డిపేట్,జనవరి30(ప్రజాజ్యోతి):** ఫిబ్రవరి 3వ తేదీన నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో అయ్యప్ప దేవస్థాన మందిర నిర్మాణం భూమి పూజకు హాజరు కావాలని గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు అయ్యప్ప దేవస్థానం కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నేతలు ఎమ్మెల్యే ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రా%శీ%చంద్ర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,సంజీవులు గోపాల్,లక్ష్మణ్ ఠాగూర్, ఇమామ్ ,మాణిక ఓ్ చౌదరి,అయ్యప్ప స్వాములు వీరేందర్ గౌడ్, వంశీకృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.

## గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు



**రాజంపేట (కామారెడ్డి) జనవరి 30 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి: బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారి పిలుపు మేరకు, కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బీఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ ఆదేశానుసారం గాంధీ గంజ్ ఆవరణలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ 420 హామీలిచ్చి, వాటిని అమలు చేయక ప్రజలను మోసం చేసినందుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కుంబాల రవి యాదవ్, మాజీ కౌన్సిలర్లు గెరిగంటి లక్ష్మీనారాయణ, పోలీస్ కృష్ణాజీరావ్, రైతు బంధు కమిటీ మండల అధ్యక్షులు నిట్టు లింగారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూతురు వివాహ వేడుకలు పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి

### -హైకోర్టు న్యాయమూర్తికి పోలీసుల గౌరవ వందనం

**నాగిరెడ్డిపేట్,జనవరి30(ప్రజాజ్యోతి):**రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్ రెడ్డి నాగిరెడ్డిపేట్ మండలంలోని రాఘవపల్లి గ్రామంలో తన కూతురి వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. గురువారం న్యాయమూర్తి తన కూతురు వివాహం జరుపుతున్న సందర్భాన్నిపురస్కరించుకొని పెళ్ళికిముందు నిర్వహించే పోచమ్మ తల్లి పండుగ వేడుకలు తన కూతురు అమ్మమ్మ, తాత గ్రామం రాఘవపల్లి లో నిర్వహించారు. హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్ రెడ్డి భార్యాభర్తలు. న్యాయమూర్తి కోరిక మేరకు పోచమ్మ పండుగను రాఘవపల్లి లో నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కి పోలీసులు గౌరవవందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్,సీఐ రవీందర్ నాయక్,ఎస్సై మల్లారెడ్డి పోలీస్ సిబ్బందితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పేదలకు న్యాయం చేయడమే నా లక్ష్యం

## - హైకోర్టు న్యాయవాదిగా ప్రమాణం స్వీకారం చేసిన తిరుపతిరెడ్డి



**తాడ్వాయి జనవరి 30 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలం ఎండ్రియల్ గ్రామానికి చెందిన రెడ్డి గారి , తిరుపతి రెడ్డి ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి తన స్వయంకృషి పనులు చేసుకుంటూ ఉన్నత విద్యలు చదువుకుంటూ నిత్యం ఏదో ఒక్క ప్రజలకు సేవ చేయాలని తపనతో , ఒకవైపు చదువు, మరొకవైపు పేదలకు ఏదో ఒక రూపంలో సహాయం , పేదవారికి రావలసిన సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వాలకు, అధికారులకు తెలియజేయడం తనవంతుగా పేదవారికి సహాయం చేయడం, అనునిత్యం గా మార్చుకున్నారు. ఇంకా తన వంతు పేదలకు ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా గ్రామానికి, జిల్లాకు తెలంగాణ రాష్ట్రానికి తన వంతుగా న్యాయంగా, న్యాయవాదిగా నల్ల కోర్టు వేసుకొని హైదరాబాద్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేసినందుకు, పేదల తరఫున వాదించాలని తన కలను నిజం చేసుకున్నారని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.


## ఎన్నికల కోడ్ ఉల్లంఘన: అధికారుల ఆధ్వర్యంలో ప్లెక్సీలు, జెండాలు తొలగింపు



**రాజంపేట (బిబిపేట) జనవరి 30 (ప్రజా జ్యోతి)** బిబిపేట మండల కేంద్రంలోని ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రచార సామగ్రిని తొలగించాలనే ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఏ పార్టీలు స్పందించకపోవడంతో అధికారులు స్వయంగా చర్యలు తీసుకున్నారు. బిబిపేట మండలంలో ఎమ్మార్వో గిద్ద, పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి పార్టీల ప్లెక్సీలు, జెండాలను తొలగించారు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రచార పదార్థాలు తొలగించాలని నిన్నే ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అవి అలాగే ఉండటంతో ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ, "ఎన్నికల నియమాలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం. ఎక్కడైనా ఇంకా ప్రచార బోర్డులు, ప్లెక్సీలు, జెండాలు కనిపిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, పంచాయతీ సిబ్బంది, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీటీసీ ఏర్పాటుకు అధికారిక సూచన

**రామారెడ్డి జనవరి 31 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండల పరిధిలో ఉన్న సింగరాయపల్లి గ్రామం, ప్రస్తుతం పాల్వంచ మండల పరిధిలోకి వెళ్లిన ందున, రామారెడ్డి మండల కేంద్రంలో జనాభా ప్రాతిపదికన నూతన ఎంపీటీసీ ఏర్పాటు



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE DISTRICT COLLECTOR & DISTRICT ELECTION AUTHORITY, KAMAREDDY

Proc. No. B4/341/Elections/2025 Date : 30.01.2025.

NOTICE OF PUBLICATION OF DRAFT LISTS OF MPTC'S IN RAMAREDDY MANDAL OF KAMAREDDY DISTRICT

Notice is hereby given that the draft list of MPTCS in RAMAREDDY Mandal of Kamareddy District is prepared and published on 30.01.2025 and enclosed in the annexure in accordance with the G.O.Ms.No.877, PR, RD & Relief (Elections-1) Department, dated: 03-12-1994 and is kept open for inspection in the MPTCs concerned in Mandal Praja Parishad RAMAREDDY and in the office of the Zilla Praja Parishad, Kamareddy.

Any person who wishes to lodge any claim of objection for inclusion / deletion of Gram Panchayat from any MPTCs in the Mandal may with sufficient reasons and as per the guidelines issued vide G.O.Ms.No.877, PR, RD & Relief (Elections-1) Department, dated: 03.12.1994 and Govt. Memo No. PRRD-MZAD/3/1239/2024, Dt.30.01.2025 file their objections with the District Collector & Election Authority, Kamareddy on 30.01.2025 & 31.01.2025 which will be considered, if the objection so filed is in full agreement with the guidelines issued in the G.O. aforesaid and relevant.

Sd/-
District Collector & Election Authority, Kamareddy

// Attested //
Chief Executive Officer, ZPP Kamareddy

కొరకు గురువారం అధికారిక సూచన చేయడం జరిగింది. ఇట్టి కొత్త ఎంపీటీసీ ఏర్పాటు స్కూల్ తండా ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క విషయంలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో తెలపవలసిందిగా తెలిపారు.

# సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి ఘన నివాళి



**రాజంపేట (కామారెడ్డి) జనవరి 30 (ప్రజా జ్యోతి)**
కామారెడ్డి: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పోరాటం అమోఘం అని, శాంతియుత ఉద్యమాల ద్వారా ప్రజలను ఐక్యం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. అయితే, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అనుబంధ సంఘాలు గాంధీజీని హత్య చేసిన గాడ్సేను దేవుడిలా చిత్రీకరించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. గాంధీజీని హత్య చేసిన గాడ్సేను సమర్థించడం అంటే, భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, దేశ ప్రజలను అవమానించినట్లేనని వ్యాఖ్యానించారు. దేశం కోసం భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ లాంటి మహానాయకులు ప్రాణత్యాగం చేస్తే, ఆర్ఎస్ఎస్ చీఫ్ సావర్కర్ బ్రిటిష్ ప్రభుత్వానికి క్షమాభిక్ష అర్థించి వారి అనుకూలంగా మారడం దారుణమని ఆరోపించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ గాంధీజీపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు, మోతీరం నాయక్, జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి సమీక్ష సమావేశం

**రాజంపేట (కామారెడ్డి) జనవరి 30 (ప్రజా జ్యోతి)**
కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో నేడు (శుక్రవారం) స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మున్సిపాలిటీకి సంబంధించిన అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో మున్సి పల్ పరిధిలో పారిశుద్ధ్య, వాటర్ వర్క్స్, ఇంజనీరింగ్, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులతో



విడివిడిగా చర్చలు జరిపే అవకాశం ఉంది. మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ, సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఈ సమా వేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. మున్సిపల్ పరిధిలో చేపట్టాల్సిన పనుల గురించి ఎమ్మెల్యే అధికారు ల తో సమీక్ష నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేసే అవకాశముంది.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**రాజంపేట (కామారెడ్డి) జనవరి 30 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన పలు గ్రామాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందుకుంటున్న వారికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. కామారెడ్డిలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు. లబ్దిదారులు సీఎం సహాయనిధి ద్వారా అందిన ఆర్థిక సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన వారు, అవసరమైన వారందరికీ ఈ నిధి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## 3న అయ్యప్పస్వామి మందిర నిర్మాణానికి భూమి పూజ

### - ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

**నాగిరెడ్డి పేట్, జనవరి 30 (ప్రజాజ్యోతి)**:ఫిబ్రవరి 3వ తేదీన నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలో అయ్యప్ప దేవస్థాన మందిర నిర్మాణం భూమి పూజకు హాజరు కావాలని గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు అయ్యప్ప సేవాసమితి సభ్యులు ఆహ్వాన పత్రికను



అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రా చంద్ర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,సంజీవులు గోపాల్,లక్ష్మణ్ ఠాగూర్, ఇమామ్,మాణిక్ చౌదరి,అయ్యప్ప స్వాములు వీరేందర్ గౌడ్, వంశీకృష్ణ గౌడ్ ఉన్నారు.

## మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నియామకం


### - మండల మహిళా అధ్యక్షురాలు అంజలి



**రామారెడ్డి జనవరి 30 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండల మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆధ్వర్యంలో రామారెడ్డి మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా దండ బోయిన అంజలి రవి ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షురాలుగా పూసల స్వరూప, ఎన్నిక అయినట్లు ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చిట్టి మేళ అరుణ సమక్షంలో నూతనంగా ఎన్నిక రావడం జరిగింది.

## ఉపాధిహామీ సిబ్బందికి పే స్కేల్ వర్తింపజేయాలని ఎంపీడీవో కు వినతి

**నాగిరెడ్డి పేట్, జనవరి 30 (ప్రజాజ్యోతి)**: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బందికి పే స్కేల్ వర్తింపజేయాలని కోరుతూ సిబ్బంది ఎంపీ డీవో ప్రభాకర్ చారికి వినతిపత్రం సమర్పించారు. గురువారం నాగిరెడ్డి పేట్ ఎంపీడీవో



కార్యాలయంలో ఆయనను కలిసి విన్నవించారు. తమకు గత మూడు మాసాలుగ వేతనాలు అందడం లేదని తద్వారా తమ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నామని విన్నవించారు. అలాగే ఎన్నో ఏళ్లుగా తాము విధులు నిర్వహిస్తున్నప్పటికి తమకు పే స్కేల్ వర్తింపజేయడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి తమకు మూడు మాసాల జీతాలు చెల్లించాలని, పే స్కేల్ వర్తింప జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సాయులు తో పాటు టిఏలు,కంప్యూటర్ ఆపరేటర్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.